# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

06.03.2026 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 227 | పేజీలు : 10 Pages : 10 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన

2

మూసీ పునరుద్ధరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం నాగోల్ సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతాలను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితర నేతలతో కలిసి ఆయన పరిశీలించారు.

- 'తెలంగాణ ఫస్ట్' నినాదంతో ముందుకు..
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- లిక్కర్ కేసు కొట్టేయడంతో శ్రీవారి సేవలో..



## త్వరలో కొత్త రాజకీయ పార్టీ

3

## తగ్గేదే లేదంటున్న ఇరాన్

### ఇజ్రాయిల్, అమెరికాకు దీటుగా జవాబు

మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్

చైనా సహకారంతోనే అంటూ అంతర్జాతీయ కథనాలు



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వ లు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న వి ధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు.

## అమెరికా కోసం భారత నావికాదళం

4



- అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం



## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

### కాంగ్రెస్ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

- ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని స్వతంత్ర అభ్యర్థి
- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

**హైదరాబాద్, మార్చి 5:** రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మిగతా 3 లో

## నేటి నుంచి పల్లెల్లో 'ప్రజాపాలన' పండుగ

10 రోజుల పాటు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్ ● ఉత్తమ సేవలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు

3



3

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

కడియం విచారణ పూర్తి..

దానం విచారణ 7కు వాయిదా



## కట్రలు కూలి

ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

టోలిచౌకీలో కూలిన భవనం



3

## తెలంగాణలో భారీ వర్షాలు

18 లేదా 19 తర్వాత వానలు

వాతావరణ శాఖ హెచ్చరికలు

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



2

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు.

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

- హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం
- అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి
- తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

3






# ప్రజాపాలన ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి5:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఖమేనీ మృతికి భారత్ సంతాపం

**రాయబార కార్యాలయంలో విక్రమ్ మిస్రీ సంతకం**

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ భారత్ తరఫున సంతాప సందేశాన్ని రాశారు. అనంతరం ఇరాన్ రాయబారితో మిస్రీ మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు దాడిచేసి ఆ దేశపు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హతమార్చాయి. దాంతో పొరుగు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. దాడులు, ప్రతిదాడులతో మధ్యప్రాచ్యం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో జీవనాడి లాంటి హార్ముజ్ జలసంధిని మూసివేసింది.

# బలగం' నటుడు మురళీధర్ గౌడ్ సతీమణి శశికళ మృతి

**మాజీ వార్డు సభ్యురాలిగా పట్టణానికి విశిష్ట సేవలు**

**అనారోగ్యంతో కన్నుమూత.. రామాయంపేటలో విషాదం**

**రామాయంపేట, మార్చి 05 (ఇదే నిజం):**



మెదక్ జిల్లా రామాయంపేటలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు మురళీధర్ గౌడ్ (బలగం నారాయణ) భార్య, మాజీ వార్డు సభ్యురాలు ఐరేని శశికళ మురళీధర్ గౌడ్ గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతంలో రామాయంపేట గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఆమె వార్డు సభ్యురాలిగా ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. ఆమె మరణవార్త తెలియగానే పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుమారుడు ఐరేని పృథ్వీరాజ్ గౌడ్ (బాలు) అంత్యక్రియల వివరాలను వెల్లడించారు. శశికళ భౌతికకాయాన్ని పలువురు నేతలు, ప్రముఖులు దర్శించి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, ప్యాక్స్ మాజీ చైర్మన్ చంద్రం ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ ప్రజలకు సేవ చేసిన ఆమె మృతి పట్టణానికి తీరని లోటు అని పలువురు పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో బీజేపీ నాయకుడు గోళ్ళపల్లి నవీన్ గౌడ్, పత్రికా రంగ ప్రముఖులు శ్రీనివాస శర్మ, మల్లేశం, రాము, దేవరాజు ఉన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి వంటి పలువురు రాజకీయ, సామాజిక నేతలు నివాళులర్పించారు.

# మెదక్ మున్సిపాలిటీలో 99 రోజుల ప్రణాళికపై సమీక్ష



**మెదక్, మార్చి 06 (ఇదే నిజం):**

మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రక్షాళన పేరిట రూ. 1.50 లక్షల కోట్ల స్కామ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి ధ్వజం
- నాగోల్ వద్ద మూసీ పరివాహక ప్రాంతాల పరిశీలన



**హైదరాబాద్,మార్చి 5:** మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్



ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# త్వరలో కొత్త రాజకీయ పార్టీ

- 'తెలంగాణ ఫస్ట్' నినాదంతో ముందుకు..
- జాగృతి అధ్యక్షురాలు కవిత
- లిక్కర్ కేసు కొట్టేయడంతో శ్రీవారి సేవలో..



**తిరుపతి, మార్చి 5:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన యువనేత మేసన్ బిన్ అబ్దుల్లా

**మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులతో నిలిచిన నీటి సరఫరా**

**25వ వార్డులో ట్యాంకర్ ద్వారా తాగునీటి పంపిణీ**

**నిరంతరం ప్రజల సేవలోనే ఉంటానని స్పష్టీకరణ**

**మెదక్, మార్చి 06 (ఇదే నిజం):**



మెదక్ పట్టణంలో మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు పనుల కారణంగా రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మేసన్ బిన్ అబ్దుల్లా వెంటనే స్పందించారు. మున్సిపాలిటీ ద్వారా వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి వార్డు నంబర్ 25 పరిధిలోని ఇళ్లకు తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ చొరవతో వార్డు ప్రజలు మేసన్ బిన్ అబ్దుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేసన్ బిన్ అబ్దుల్లా మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్‌పర్సన్ దొంతి నరేష్ గౌడ్లకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు నాయకుడిగా మారాలనుకునే వారికి ముఖ్యం కావొచ్చు కానీ, తాను మాత్రం ప్రజల నిజమైన సేవకుడిగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటానని, భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# కోహినూర్ ఫీడ్స్ ఆధ్వర్యంలో గోధుమ క్షేత్ర ప్రదర్శన



**ఆదిలాబాద్, మార్చి 5:** జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో కోహినూర్ ఫీడ్స్ వారి ఆధ్వర్యంలో కేఎస్‌డబ్ల్యూఉ54 అనే కొత్త గోధుమ రకం క్షేత్ర ప్రదర్శనను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, రవీందర్ మాట్లాడుతూ కేఎస్ డబ్ల్యూ-54 గోధుమ రకం అధిక దిగుబడిని ఇచ్చే రకమని తెలిపారు. సరైన సాగు పద్ధతులు పాటిస్తే ఎకరానికి సుమారు 13 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో కోహినూర్ ఫీడ్స్ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు పాల్గొని రైతులతో చర్చించారు. రైతులు పంట పెంపకం, ఎరువుల వినియోగం, రోగనిరోధకత వంటి అంశాలపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.

# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.



### చివరి రోజు కోలాహలం

కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

**హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం**

**అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి**

**తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు**


**హైదరాబాద్, మార్చి 5:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.




# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- **తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు**
- **వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్, మార్చి 5:** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.



# తెలంగాణలో భారీ వర్షాలు

- **మార్చి 18 లేదా 19 తర్వాత భారీ వానలు**
- **అప్పటి వరకు తప్పని భానుడి భగభగలు**
- **వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు**

**హైదరాబాద్, మార్చి 5 :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో వాతావరణం అనూహ్యంగా మారనుంది. మార్చి మధ్య వరకు భానుడి భగభగలు కొనసాగనుండగా.. ఆ తర్వాత అకాల వర్షాలు పలకరించనున్నాయని వాతావరణ శాఖ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ముదిరిపోతున్నాయి. మార్చి 18వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకు చేరవచ్చు. హైదరాబాద్ నగరంలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుంచి 37 డిగ్రీల మధ్య నమోదు కానున్నాయి. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల మధ్య ప్రజలు అనవసరంగా బయటకు రాకూడదని.. ముఖ్యంగా వృద్ధులు , చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తూ మార్చి 18 లేదా 19వ తేదీ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈసారి కురిసే వర్షాలు గత ఫిబ్రవరిలో వచ్చిన వానల కంటే తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట కోత దశలో ఉన్న రైతులు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది తెలంగాణలో వాతావరణ మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిబ్రవరి రెండో వారం నుంచే వేసవి ఛాయలు మొదలవ్వడం, మళ్ళీ నెలాఖరులో అకాల వర్షాలు ముంచెత్తడం దీనికి నిదర్శనం. ఈ ఏడాది ఎల్-నినో ప్రభావం వల్ల సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదల దృష్ట్యా రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేశారు. ఎండల వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా నిమ్మరసం, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.





# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి..** **దానం విచారణ 7కు వాయిదా**

**హైదరాబాద్, మార్చి 5:** పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# నేటి నుంచి 'ప్రజాపాలన'

**హైదరాబాద్, మార్చి 5 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ నేటి నుంచి సరికొత్త దశకు చేరుకోనుంది. ఈ నెల 6 నుంచి 15 వరకు పది రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్యం, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా 'నోడల్ సెల్'ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ క్షేత్రస్థాయి పురోగతిపై నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేపు (మార్చి 6న) ఉమ్మడి జిల్లాల స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల అధ్యక్షతన సన్నాహక సమావేశాలు నిర్వహించి, కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ 10 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పత్రాలు మరియు పురస్కారాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వంటి అంశాలకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.


# ఐదంతస్తుల భవనం నుంచి పడి ముగ్గురి దుర్మరణం

**హైదరాబాద్, మార్చి 5:** నగరంలోని టోలిచౌకీలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఐదంస్తుతల భవనం నుంచి పడి పలువురు కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్.. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు పైనుంచి కిందకు పడిపోయారు. దాంతో ముగ్గురు అడికక్కడే మృతిచెందగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. టోలిచౌకీలో జరిగిన ప్రమాదానికి సంబంధించి బిల్డింగ్‌కి జీ౦2 మాత్రమే పర్మిషన్ ఉన్నట్టుగా గుర్తించారు. ఈ విషయంపై షేక్ పేట్ ఎమ్మార్వో స్పందించారు. 'మిగతా ఫ్లోర్లకు పర్మిషన్ లేనందున బిల్డింగ్‌ని సీజ్ చేయబోతున్నాం. ఇద్దరు ఇక్కడికి ఇక్కడే మృతి చెందారు. ఇంకొకరు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మొత్తం ముగ్గురు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న ఓలివ్ హాస్పిటల్‌లో చేర్చాం. మృతి చెందిన మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించాం' అని తెలిపారు.

# భర్త మృతిని తట్టుకోలేక భార్య మృతి

**4 గంటల వ్యవధిలోనే దంపతుల కన్నుమూత**

**జగిత్యాల, మార్చి 6:** జగిత్యాల జిల్లాలో హృదయాన్ని కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆయన తల్లిదండ్రులు చుక్కరెడ్డి, శంకరవ్వ కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కన్నుమూశారు. సమాచారం ప్రకారం చుక్కరెడ్డి అనారోగ్యంతో బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేక ఆయన భార్య శంకరవ్వ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ విషాదంతో తీవ్రంగా కలత చెందిన ఆమె అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కన్నుమూశారు. నాలుగు గంటల వ్యవధిలోనే దంపతులు ఇద్దరూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా కుమారుడు సత్తిరెడ్డి నాలుగు రోజుల క్రితమే వ్యవసాయ విజ్ఞాన యాత్రకు వెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనతో మద్దులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# తగ్గేదే లేదంటున్న ఇరాన్

- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ.. అంతర్జాతీయ కథనాలు



**టెహ్రాన్, మార్చి 5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.



సంపాదకీయం

# అభివృద్ధి అంటే విధ్వంసం కాదు!

## మూసీ ప్రక్షాళనలో మానవీయ కోణం ఏది?

## నివాస హక్కులను కాలరాయడం అప్రజాస్వామికం

స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా, నేటికీ సామాన్యుడి సొంతింటి కల ఒక అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాలు ప్రజాక్షేమం కంటే 'అభివృద్ధి' అనే ఆకర్షణీయమైన పదం వెనుక దాగి ఉన్న కార్పొరేట్ ప్రయోజనాలకే పెద్దపీట వేయడం శోచనీయం. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చర్చనీయాంశంగా మారిన మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. నదిని ప్రక్షాళన చేయడం, కాలుష్యాన్ని తరిమికొట్టడం అనేది నగరవాసులందరి ఆకాంక్షే అయినప్పటికీ, ఆ పేరుతో వేలాది మందిని నిరాశ్రయులను చేయడం ఏ రకమైన పాలన అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

అధికారం కోసం అడ్డదారులు తొక్కడం, తాయిలాలతో ఓట్లు దండుకోవడం పరిపాటిగా మారిన నేటి రోజుల్లో, ఒక ప్రభుత్వానికి మరో ప్రభుత్వానికి తేడా లేకుండా పోతోంది. గతంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయించి, రైతులను రోడ్డున పడేసిన తీరును తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో అదే రకమైన అరాచకానికి తెరలేపడం ఆందోళనకరం. అహ్మదాబాద్‌లో పటేల్ విగ్రహం కంటే ఎత్తైన గాంధీ విగ్రహాన్ని మూసీ తీరాన నెలకొల్పాలన్న ప్రభుత్వ ఆశయం గొప్పదే కావచ్చు, కానీ వేలాది మంది పేదల గూడు చెడగొట్టి నిర్మించే విగ్రహం ఆ మహాత్ముడి ఆశయాలకే తూట్లు పొడవడం కాదా?

మూసీ నది వెంట దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రజలకు ఈ మట్టితో, ఆ ఇళ్లతో విడదీయలేని అనుబంధం ఉంది. వారిని బలవంతంగా ఖాళీ చేయించే ముందు ప్రభుత్వం కొన్ని ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న పాలకులు, ఈ పేదలకు ఎక్కడ భూమి ఇస్తారు? ఇల్లు కోల్పోయిన వారికి ఇచ్చే పునరావాసం కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే చిన్న గదులకే పరిమితమా? పునరావాసం అంటే కేవలం ఒక పైకప్పు ఇవ్వడం కాదు; అక్కడ వారికి ఉపాధి, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే.

ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల పేరుతో అర్ధరాత్రి ప్రజలను తరిమికొట్టిన ఘటనలు ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతున్నాయి. మూసీ ప్రాజెక్టు నిజంగానే ప్రజల కోసమే అయితే, అందులో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. "భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు" అనే స్పష్టమైన హామీతో పాటు, పూర్తిస్థాయి మౌలిక వసతులతో కూడిన కాలనీలను ముందే నిర్మించి చూపాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం, కానీ ఛిన్నాభిన్నమైన ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పాలకులు తమ 'అభివృద్ధి' దాహాన్ని పేదల కన్నీళ్లపై తీర్చుకోకుండా, మానవీయ కోణంలో ఆలోచించి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# అమెరికా మరో దుస్సాహసం

### అణు వార్‌హెడ్ క్షిపణి పరీక్ష

**వాషింగ్టన్, మార్చి 5:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా భారీ అణు సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికా సైన్యం కాలిఫోర్నియా తీరంలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి శక్తిమంతమైన మినిట్‌మ్యాన్-3 ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్షను అమెరికా సాధారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిందని అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి పరీక్ష సాంటా బార్బరా సమీపంలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నిర్వహించారు. ఈ ప్రయోగంలో నిరాయుధ రాకెట్‌ను ఉపయోగించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ప్రయోగించిన క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ ఐస్ ల్యాండ్ సమీపంలోని లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు అమెరికా స్పేస్ ఫోర్స్ వెల్లడించింది. మినిట్‌మ్యాన్-3 క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థలో కీలక భాగమని అధికారులు తెలిపారు. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమాపై పడేసిన అణుబాంబుల కంటే 20 రెట్లు శక్తివంతమైన వార్‌హెడ్‌లను మోయగల క్షిపణి అని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ ప్రకారం.. ఈ పరీక్ష పూర్తిగా రక్షణాత్మక ప్రయోజనాల కోసం నిర్వహించిందని అధికారులు తెలిపారు. క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం, ప్రభావం, సిద్ధంగా ఉండే చర్యలను పరీక్షించడం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే వివిధ మిషన్ ప్రొఫైల్స్ ద్వారా మినిట్‌మ్యాన్-3 వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా భూమి ఆధారిత అణు దాడి వ్యవస్థ సిద్ధతను నిర్ధారించుకోవడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.



అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రక్షణ వ్యవస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌పై దాడులు చేసిన నేపథ్యంలో ఈ క్షిపణి పరీక్ష జరగడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే ఈ పరీక్షకు ఆ ఘటనలతో ప్రత్యక్ష సంబంధం లేదని అమెరికా స్పష్టం చేసింది.



# అమెరికా కోసం భారత నావికాదళం

### అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్

### వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ, మార్చి 5:** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# ఇరాన్ యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

### గల్ఫ్‌లో 23 వేల మంది చిక్కుకున్నట్లు కథనాలు

**న్యూఢిల్లీ, మార్చి 5:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి. ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



# పేదల ఆశలు నెరవేర్చేది కాంగ్రెస్ మాత్రమే!

- ఇందిరమ్మ ఇళ్లతో గజ్వేల్‌లో కాంగ్రెస్ దూకుడు -- పేదల సంక్షేమమే మా రాజకీయ అజెండా: తూంకుంట నర్సారెడ్డి




**నేటి సాక్షి గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గంలో సంక్షేమాన్ని రాజకీయ ధ్యేయంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే తమ లక్ష్యమని, అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సామాజిక న్యాయం సాధిస్తామని తెలిపారు.గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్ తదితరులతో కలిసి మాట్లాడారు.గజ్వేల్ నియోజకవర్గానికి 35 వేల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించిన ఆయన, అందులో 80 శాతం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం బిల్లులను వేగంగా చెల్లిస్తోందన్నారు. సొంత స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబం నేరుగా సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయంగా కూడా సంక్షేమమే తమ ప్రధాన అస్త్రంగా కాంగ్రెస్ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరుస్తున్నాయని వివరించారు. గజ్వేల్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చుకుంటూ సంక్షేమం-- అభివృద్ధి రెండు చక్రాలపై ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజల విశ్వాసమే తమ బలం అని, పేదల ఆశీస్సులతో గజ్వేల్‌ను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని నర్సారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు నాయిని యాదగిరి, గుంటుకు శ్రీనివాస్, నక్క రేగొండ గౌడ్, రాములు గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, రామరాజు, గుండు లక్ష్మణ్, నాగరాజు, మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా,,మార్చి 05 నేటి సాక్షి :** అభివృద్ధిలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలంలో చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో భాగంగా చేపట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో ప్రభుత్వం 200 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలాన్ని చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. పాఠశాలకు నిర్మాణానికి సంబంధించి పనులను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి పనులు కొనసాగిస్తుందని, ఈ క్రమంలో గుత్తేదారుల సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, పెండింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులలో పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కోటపల్లి మండలం లో

కోటపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న ఆదనపు తరగతి గదులు, భోజనశాల, వంటశాలల నిర్మాణ పనులు, మధ్యాహ్నం భోజన పథకం అమలును మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతిగదులు, భోజనశాలను పరిశీలించారు. మండల తహసిల్దార్ పరిధిలో భూభారతి దరఖాస్తులను పెండింగ్



లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రతిరోజు తమ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మండల పంచాయతీ అధికారి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా,, మార్చి 5, నేటి సాక్షి :** పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ చల్లా రమ్య లతో కలిసి మంచిర్యాల శుభ్రత - ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుహహచేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్ధ్య మాత్రమే కాకుండా ఆ ఏ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించిపహరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లు, హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు దేశ్ పాండే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి త్రైమాసిక పరిశీలనలో భాగంగా సందర్శించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో బాలుడు మిస్సింగ్

## దర్యాప్తు చేస్తున్న పోలీస్‌లు-రోదిస్తున్న కుటుంబ సభ్యులు



**మంచిర్యాల జిల్లా మర్చి 05 నేటి సాక్షి చెన్నూరు :**పట్టణంలో ని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పెద్దపోలు నాగ వర్ధన్ మిస్సింగ్ కేసు స్థానికంగా కలకలం రేపు తుంది హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న నాగ వర్ధన్ బుధవారం రోజున సాయంత్రం నుంచి హాస్టల్ లో కనిపించకపోవడంతో పాఠశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న బాలుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హాస్టల్ వద్దకు చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు,చెన్నూర్ పట్టణంలోని మహంకాళివాడకు చెందిన విద్యార్థి మిస్సింగ్ కావడంతో ఒక్కసారి గా వార్త సంచలనం లేపింది . వెంటనే హాస్టల్ వద్దకు విద్యార్థి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళనకు దిగారు. హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విద్యార్థిని వెంటనే గుర్తించి సురక్షితంగా తమకు అప్పగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తు. దీనికి కారణం అయినా వారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు

# ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్ కు ఘన సన్మానం

## గున్ముకుల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో....




**నేటి సాక్షి 5,( రిపోర్టర్ ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలానికి బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్ కు గురువారం ధన్వాడ మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్లో గున్ముకుల గ్రామ సర్పంచ్ అనంతమ్మ అయ్యప్ప రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింల ఆధ్వర్యంలో శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి బాలయ్య గౌడ్, శ్రీ నర్సిరెడ్డి ఎన్ నర్సింలు లక్ష్మీనారాయణ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రోనిపల్లి గ్రామంలోనే మొక్కల నర్సరీ కేంద్రంను ఏర్పాటు చేయాలి

## కొండ్రోనిపల్లి గ్రామ సర్పంచ్ సుధాకర్....



**నేటి సాక్షి నారాయణపేట, మార్చి 5, (రిపోర్టర్ ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని కోండ్రోన్ పల్లి గ్రామంలోనే ప్రభుత్వ మొక్కల నర్సరీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సుధాకర్ అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో అధికారుల ఆదేశాల మేరకే నర్సరీ కేంద్రాన్ని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అట్టి మొక్కల నర్సరీ కేంద్రాన్ని అక్కడి నుండి తొలగించి గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో పక్కన ఉన్న గ్రామం సమీపంలో ఎలా ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఖర్చు సామాగ్రి దాదాపు లక్ష నరపైగా జరిగిందని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికైన గ్రామంలోనే ఏర్పాటు చేయాలి కానీ పక్క గ్రామానికి ఎలా వెళ్తామని ఆయన అన్నారు.ఆదికారు లు స్పందించి కొండ్రంపల్లి గ్రామంలోనే మొక్కల నర్సరీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ తో పాటు జనార్దన్ రెడ్డి, బాల నరసింహులు, రహీమ్ ఖాన్, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రతి ఒక్కరికి శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి మార్చి 5 :** మండల స్థాయిలో ప్రైమరీ స్కూలుకు మరియు అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి సైన్స్ యూజెస్ ఇన్ డైలీ లైఫ్ అనే అంశం పై , మరియు ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్లోనూ మండల స్థాయిలో గౌరవనీయులు మండల విద్యాశాఖ అధికారిని తిరుమలమ్మ మేడం గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఎంపీయుపిఎస్ కోటూరు పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి గురు కార్తీక్ మండల స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందాడు ఇతనికి గైడ్ చేసిన గైడ్ టీచర్ బాబు రమేష్ తేజస్విని రమణ ను తిరుమలమ్మ మేడం గారు అభినందించారు వీరితోపాటు సీనియర్ విభాగంలో ఏడవ తరగతి విద్యార్థి మహమ్మద్ యాసిన్ జడ్పీహెచ్ఎస్ చౌడేపల్లి ఎనిమిదవ తరగతి విద్యార్థులు చారాల పాఠశాల నుండి మధుప్రియ ఎం కీర్తి పుదీపట్ల పాఠశాల నుండి చందన ముని సాయి ప్రశాంత్ గెలుపొందారు మరియు ఉపాధ్యాయుల సెమినార్లో నారాయణప్ప గెలుపొందరు వీరు రేపు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి గారు మరియు తిరుమల మేడం గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు రమేష్ రమణ సుబ్రహ్మణ్యం ఆనంద్ తేజస్విని అరుంధతి పూర్ణిమ ఎంఐఎస్ కోఆర్డినేటర్ వసంత పాల్గొన్నారు

# శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్, ఏఎంసి చైర్మన్ లకు ఘన సన్మానం



**నేటి సాక్షి శంకర్ పల్లి; మార్చి05. సుధాకర్ గౌడ్ :** శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మూడవ వార్డు కౌన్సిలర్ గుండ గిరిజ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ పార్సి రాధా బాలకృష్ణ లను హైదరాబాద్ వివి హాస్టల్స్ సెక్రెటరీ, ప్రముఖ న్యాయవాది గుండ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంసి క్లబ్ లో మిత్రులు, శ్రేయోభిలాషులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వకీల్ సాబ్ గౌరీ శంకర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మూడవ వార్డులో విజయం సాధించిన మా సోదరుడు వెనక నా స్నేహితులు, స్నేహితులు వెంట ఉండి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాకీర్ అహ్మద్, బెజగం రాజేశ్వర్, కందూరి చంద్రకుమార్, ముదిగొండ శివశంకర్, కాశెట్టి ఆనంద్, ఎస్పీ లింగం, శివానందం, సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై శ్రీనివాసచారి, ప్రభాకర్, వివి హాస్టల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నేటిసాక్షి, నల్లగొండ :** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు గురువారం పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కళాశాల, వేదాంత జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే, పరీక్షా హాలులోకి అనుమతించాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# రైతుబంధు విషయంలో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- **బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఘాటు**




**నేటిసాక్షి/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలు సమీపించినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుబంధు గుర్తుకు వస్తుందని ఆయన ఆరోపించారు. రైతుల సంక్షేమం గురించి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం రైతుబంధు నిధుల విడుదల విషయంలో స్పష్టత లేకుండా పూటకో తేదీ ప్రకటిస్తూ రైతులను అయోమయంలోకి నెట్టేస్తోందని జంపన్న అన్నారు. రైతులు పండిస్తున్న పంట కాలం సగం పూర్తయిపోయినా ఇప్పటికీ రైతుబంధు అందని పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు తమ భూముల్లో కష్టపడి పంటలు పండిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులకు వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయకుండా ఆలస్యం చేయడం రైతుల పట్ల అన్యాయమని జంపన్న అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను విడుదల చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

# విజయవంతంగా ముగిసిన భారత్ యూత్ పార్లమెంట్-2026



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ మరియు జిల్లా వికసిత్ యూత్ పార్లమెంట్ చైర్మన్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ గారి అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అతిధి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మారం రమణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఈ వేడుకలను జ్యూరీ మెంబెర్స్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ భగవంత్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ శీలం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ మంజుల చకీలం, కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు గురవయ్య, పర్యావరణ శాస్త్రవేత్త సురేష్ గుప్తా, జ్యోతి ప్రజ్వలన చేసి, వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 ను





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం-2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, వికసిత్ భారతదేశంగా- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే యువత ఆలోచనలతో ముందు కొనసాగాలని సదుద్దేశంతో జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో అసెంబ్లీలో, జాతీయ స్థాయిలో పార్లమెంటులో చర్చించే అవకాశంతో పాటు, యువత ఆలోచనల తో వికసిత్ భారత్ సాధించాలని అనే లక్ష్యంతో, కొనసాగుతున్నదని అన్నారు. అనంతరం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ కో- ఆర్డినేటర్ కోటయ్య మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో యూత్ పార్లమెంట్ లో విద్యార్థులు, యువకులు పాల్గొని, ఈ ఏడాది జిల్లా స్థాయి పోటీ అంశం అయిన '»50 Years of Emergency: Lessons for Indian Democracy (50 సంవత్సరాలకు ముందుగా అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు) ఈ అంశం పై 3 నిమిషాలు ప్రసంగించి , ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జ్యూరీ మెంబెర్స్ ద్వారా సెలెక్ట్ చేసి రాష్ట్ర అసెంబ్లీకి పంపించామని, ఈ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొన్న విద్యార్థులకు మరియు యువకులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ నుంచి కూడా పార్లమెంట్ కు ఎంపిక కూడా చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్,డాక్టర్ బొజ్జా అనిల్ కుమార్,డాక్టర్ ఆదె మల్లేశం, కంబాలపల్లి శివరాణి, మంద సావిత్రి, అంకూస్,నాగరాజు మరియు పార్టిసిపేషన్స్ బోధన బోధనేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణ భారతం -వారసత్వ వికాసం భారత్ లక్ష్యంగా- 2025 లో ప్రపంచ వృద్ధి రేటు 3% ఉంటే భారత వృద్ధిరేటు 6.6% గా అంచనా వేసుకోగా 8.2%గా నమోదైనది. 2025లో ప్రపంచంలో జపాన్ ను అధికమించి అమెరికా చైనా, జర్మనీ ల తర్వాత ఇండియా 4.187 లక్షల కోట్లతో నాలుగో స్థానంలో అతిపెద్ద నాలుగవ ఆర్థిక వ్యవస్థగా నిలచినది. ప్రపంచంలోనే బిలీనియర్స్ ఎక్కువగా ఉన్న మూడో దేశం, మిలినియర్స్ ఎక్కువగా ఉన్న నాలుగో దేశం ఇండియా విదేశీ మారక నిల్వలలో నాలుగవ స్థానంలో భారతదేశం కేవలం శక్తిని అందించే దేశంగా కాకుండా మేధోశక్తినీ అందించే దేశంగా ప్రపంచ వేదికపై నిరూపించుకుంటున్నది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత రిమీటెన్స్ పొందుతున్న దేశంగా చెప్పవచ్చుని, అధిక జీవన ప్రమాణాలు ప్రపంచస్థాయి మౌలిక సదు-పాయాలు, శక్తి ఆహారం, రక్షణ, టెక్నాలజీ రంగాలలో సంపూర్ణ స్వావలంబన సాధించాలి భారత దేశ మేధస్సు అమెరికా సంపద కారాదు-భారత మేధస్సు భారత దేశ సంపద కావాలని, మేరా యువ భారత్, భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు నాగార్జున ప్రభుత్వ కళాశాల యన్ యస్ యస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 న విజయవంతం అయ్యిందని అన్నారు.: వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 నోడల్ కో-ఆర్డినేటర్ నర్సింగు కోటయ్య, నాగార్జున ప్రభుత్వ అటానమస్ కళాశాల, నల్లగొండ.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది- భీమ్ భరత్

- **ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్..**



**నేటి సాక్షి, శంకర్ పల్లి: మార్చి05 సుధాకర్ గౌడ్ :** శంకర్ పల్లి మండల పరిధిలో చందిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం లిచేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆయన సతీమణి శ్రీజ్యోతి భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఈనాడుయిన పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లీ మండలం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి గారు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం చిన్న కృష్ణ రెడ్డి, సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్, మాజీ ఎంపిటిసి ఏ జాజ్ , కౌన్సిలర్ సమీ, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , శశికిరణ్ , తౌఫీక్ , శివ , అంతప్పగూడ కొండ పెంటయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్ , సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ దేవస్థానంలో మొదటి రోజు ప్రశాంతంగా బహిరంగ వేలం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి మార్చి 5 :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఒక సంవత్సరకాలానికి వివిధ రకాల లైసెన్స్ హక్కులకు ఈ ప్రొక్యూర్మెంట్, స్టీల్ టెండర్, బహిరంగ వేలము ద్వారా హెచ్చుపాటదారుల పేరిట లైసెన్స్ మంజూరు చేయుటకు దేవస్థానం కార్యాలయం వద్ద నిర్వహించిన వేలం పాటలో దేవస్థానం మరియు పంచాయతీకి చెందిన టోల్ గేటు నిర్వహించుకొను హక్కు 73 లక్షలు హెచ్చుపాటదారుడిగా జె. రమణ కైవసం చేసుకున్నాడు. కొండపైన కొబ్బరికాయలు అమ్ముకొనే హక్కును పగడాల హరిప్రసాద్ రాయల్ యాభైనాలుగు లక్షలా ఏడువేలకు దక్కించుకున్నారు. తలనీలాలు సేకరించుకొనే హక్కును ఇరవై ఏడు లక్షలా పదిహేనువేలకు యాదగిరి దక్కించుకు న్నారు. పెద్దబోగము, చిన్నబోగము సేకరించుకొనే హక్కును ఎనభైఎనిమిది లక్షలకు గోపి కైవసం చేసుకున్నాడు. భక్తులు సమర్పించిన చీరలు, రవికలు సేకరించుకొనే హక్కును నలభైఏడు లక్షలా ఆరువేల రూపాయలకు గంగులప్ప దక్కించుకున్నారు. క్లాక్ రూమ్ నిర్వహించడం సెల్ ఫోన్లు భద్రపరచడం, లగేజీ భద్రపరచడం హక్కును పద్దెనిమిది లక్షలా యాభైవేలకు కిరణ్ దక్కించుకోవడమైనది. ఐతే కొండపైన పూల హారాలు, నిమ్మకాయలు, వడిబాల సామాగ్రి అమ్ముకొనే హక్కును పాటదారులు, డిపాజిట్ దారులు ఎవరూ హాజరు కాకపోవడంతో వాయిదా వేయడమైనదని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు గంగిరెడిఢ, సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ చిన్నరెడ్డెప్ప, సిబ్బంది, డిపాజిట్ దారులు పాల్గొన్నారు.



# వరల్డ్ కప్ షాక్..

## పాపం ఆఫ్ఘన్ క్రికెట్ టీం కెప్టెన్ ఔట్!

## కొత్త సారథి ఎవరంటే?

**ఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. టీ20 వరల్డ్ కప్ 2026లో జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో కెప్టెన్సీలో మార్పులు చేస్తూ కీలక ప్రకటన విడుదల చేసింది. స్టార్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ స్థానంలో యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ ను ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు కొత్త కెప్టెన్‌గా నియమించింది. టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ 'డి'లో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఘోరంగా విఫలమైంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి, మొదటి రౌండ్‌లోనే ఈ మెగాటోర్నీ నుంచి ఆఫ్ఘన్ నిష్క్రమించింది. రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో బోర్డు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### ఎవరీ ఇబ్రహీం జద్రాన్..


డిసెంబర్ 12, 2001 ఖోస్త్, ఆఫ్ఘనిస్థాన్‌లో జన్మించిన ఇబ్రహీం జద్రాన్ ఆఫ్ఘన్ జట్టులో నమ్మదగ్గ ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన వయస్సు 24 ఏళ్ల 83 రోజులు. ఇబ్రహీం జద్రాన్ క్రికెట్ ప్రస్థానం పరిశీలిస్తే.. కుడిచేతి వాటం బ్యాటర్, పార్ట్ టైమ్ మీడియం పేస్ బౌలర్‌గా జట్టుకు సేవలందిస్తున్నాడు. ఇబ్రహీం జద్రాన్ ప్రస్తుతం ఆఫ్ఘన్ జట్టులో కీలక ఓపెనర్‌గా మూడు ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. ఇప్పటివరకు ఇబ్రహీం జద్రాన్ తన టీ20 కెరీర్‌లో అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు. ఆడిన 65 మ్యాచుల్లో 1865 పరుగులు, 33.30 సగటు, 114.83 స్ట్రైక్ రేట్‌ను నెలకొల్పాడు. ఇందులో 16 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి.

### ఇబ్రహీం రికార్డులు ఇవే:

ఇబ్రహీం కేవలం టీ20ల్లోనే కాకుండా టెస్టులు, వన్డేల్లోనూ నిలకడగా రాణిస్తున్నాడు.. ఇప్పటి వరకు 8 టెస్టు మ్యాచులు ఆడి 602 పరుగులు (సగటు: 37.62) నమోదు చేశాడు. అలాగే 39 వన్డే మ్యాచుల్లో 1869 పరుగులు (సగటు: 51.91) చేశాడు. టీ20ల విషయానికి వస్తే.. 65 మ్యాచుల్లో 1865 పరుగులు (సగటు: 33.30) చేశాడు. 2026 వరల్డ్ కప్ వైఫల్యం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌ను మళ్లీ గాడిలో పెట్టాల్సిన భారీ బాధ్యత ఇప్పుడు ఇబ్రహీం భుజస్కంధాలపై ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# క్యూరేటర్‌తో గంభీర్ వాగ్వాదం

**ముంబై:** ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌కు ఆతిథ్యమిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న ఈ హై వోల్టేజ్ పోరుకు ముందు పిచ్ రిపోర్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా వాంఖడే పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంలా ఉంటుంది, కానీ ఈసారి బయటకు వచ్చిన పిచ్ దృశ్యాలు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను కాస్త కలవరపెడుతున్నాయి. పిచ్‌పై స్పష్టంగా కనిపిస్తున్న పచ్చని గడ్డి, పేస్ బౌలర్లకు వరంగా మారేలా కనిపిస్తోంది. పిచ్ కండిషన్స్ చూసిన భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, పిచ్ క్యూరేటర్‌తో తీవ్రంగా చర్చించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్ సమయంలో గంభీర్ క్యూరేటర్‌తో చాలా సీరియస్‌గా మాట్లాడటం, అసంతృప్తి వ్యక్తం చేయడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల బంతి అనూహ్యంగా స్వింగ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లాండ్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ ఉడ్ వంటి వారు భారత టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉంది.వాంఖడే స్టేడియం చరిత్రను పరిశీలిస్తే, ఇక్కడ ఛేజింగ్ చేయడం సులభమని పేరుంది. కానీ ఈ గడ్డి పిచ్ కనుక మారకపోతే, టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని దెబ్బకొట్టాలని చూస్తుంది. ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఐపీఎల్ వల్ల ఇక్కడి పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. ఒకవేళ పిచ్ పేసర్లకు అనుకూలిస్తే, ఇంగ్లాండ్ బౌలింగ్ అటాక్ భారత్‌కు కఠిన సవాల్ విసరడం ఖాయం. మరోవైపు భారత్ కూడా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లపై భారీ ఆశలు పెట్టుకుంది. ఈ పిచ్ వివాదంపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్‌లో మనకు అనుకూలమైన స్పిన్ పిచ్ కాకుండా, పేస్ ఫ్రెండ్లీ పిచ్‌ను సిద్ధం చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తుంటే, అసలైన పోరు పిచ్‌తో సంబంధం లేకుండా ఆటగాళ్ల ప్రతిభపైనే ఆధారపడి ఉంటుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా, గంభీర్ ఆందోళన చూస్తుంటే మ్యాచ్ గమనాన్ని పిచ్ శాసించబోతోందని స్పష్టమవుతోంది.






# ఫైనల్‌కు చేరిన టీమిండియా

- 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై భారత్ విజయం
- భారత్-253/7.. ఇంగ్లండ్-246/7

**ముంబై:** టీ20 ప్రపంచకప్‌లో భారత క్రికెట్ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సూర్యకుమార్ సేన 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఇంగ్లండ్ ఓపెనర్లు బట్లర్ (25), సాల్ట్ (5) త్వరగానే అవుట్ అయినప్పటికీ, యువ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో భారత్‌ను వణికించాడు. కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో సెంచరీ బాదిన బెథెల్, విల్ జాక్స్‌తో కలిసి 77 పరుగులు, శామ్ కరన్‌తో కలిసి 50 పరుగుల భాగస్వామ్యాలను నెలకొల్పి ఇంగ్లండ్‌ను విజయం అంచులకు తీసుకెళ్లాడు. కానీ.. మ్యాచ్ ఉత్కంఠగా మారుతున్న సమయంలో భారత ఫీల్డింగ్, ముఖ్యంగా అక్షర్ పటేల్ పట్టిన క్యాచ్‌లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాయి. హ్యారీ బ్రూక్ ఇచ్చిన కష్టమైన క్యాచ్‌ను పరుగెత్తుకుంటూ వెనక్కి వెళ్లి అక్షర్ అందుకోవడం హైలైట్‌గా నిలిచింది. అలాగే విల్ జాక్స్ అవుట్ అయిన సమయంలో అక్షర్, దూబేలు కలిసి చేసిన రిలే క్యాచ్ స్టేడియంను హోరెత్తించింది. చివరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరమవ్వగా, సూర్యకుమార్ యాదవ్ బంతిని శివమ్ దూబే చేతికి ఇచ్చాడు. మొదటి బంతికే ప్రమాదకరంగా మారిన బెతెల్ రనౌట్ కావడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత జోఫ్రా ఆర్చర్ వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో ఇంగ్లండ్ 246/7 పరుగులకు పరిమితమైంది. హార్దిక్ పాండ్యా కీలక సమయంలో శామ్ కరన్ వికెట్ తీయడంతో పాటు 2 వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ వేగాన్ని అడ్డుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా తన 4 ఓవర్లలో కేవలం 33 పరుగులు ఇచ్చి హ్యారీ బ్రూక్ వికెట్ తీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ భారీగా పరుగులు ఇచ్చుకున్నప్పటికీ విల్ జాక్స్ వికెట్ తీసి కీలక బ్రేక్ ఇచ్చాడు. అద్భుతమైన బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్, సమయస్ఫూర్తితో కూడిన బౌలింగ్‌తో టీమిండియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు అందరి కళ్లు న్యూజిలాండ్‌తో జరగబోయే గ్రాండ్ ఫైనల్‌పైనే ఉన్నాయి.

## రఫ్ఫాడించిన సంజు, దూబే..

ముంబై: ట20 వరల్డ్ కప్ 2026 రెండవ సెమీ-ఫైనల్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 07 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కు 254 పరుగుల భారీ టార్గెట్ ను నిర్ధేశించింది. సంజు సామ్సన్ , అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అభిషేక్ మంచి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించాడు. కానీ 9 పరుగులకే విల్ జాక్స్ చేతిలో ఔటయ్యాడు. ఆ తర్వాత సంజు, ఇషాన్ జాగ్రత్తగా ఆడి పవర్‌ప్లేలో (6 ఓవర్లు) స్కోరును 67/1కి తీసుకెళ్లారు. పవర్‌ప్లే ముగిసిన వెంటనే, సంజు 26 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ 8.3 ఓవర్లలో 100 పరుగులు సాధించింది, ఇది ట20 ప్రపంచ కప్ నాకౌట్‌లో ఒక జట్టు చేసిన





రెండవ వేగవంతమైన స్కోరు, నిన్న (మార్చి 4) దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ 7.5 ఓవర్లలో 100 పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఇషాన్ కిషన్ (39) మంచి ఫామ్‌లో కనిపించాడు, కానీ ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో పెద్ద షాట్‌కు దిగాడు. విల్ జాక్స్ లాంగ్-ఆఫ్‌లో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. ఇషాన్ అవుట్ కావడంతో భారత స్కోరు 117/2కి తగ్గింది. ఆ తర్వాత సంజు దుబేతో కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కానీ విల్ జాక్స్ వేసిన బంతిని సంజు ఇన్సైడ్-అవుట్ షాట్ కోసం కొట్టాడు. సామ్సన్ 42 బంతుల్లో 89 పరుగులు చేసి సెంచరీ మిస్ అయ్యాడు. సంజు అవుట్ అయ్యాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. శివమ్ దూబే రనౌట్ అయ్యాడు. 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఆరో వికెట్ తిలక్ వర్మ రూపంలో పడిపోయింది. 7 బంతుల్లో 03 సిక్సర్లతో 21 పరుగులు చేశాడు. ఏడవ వికెట్ హార్దిక్ పాండ్యా 27 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ షెడ్యూల్ ముక్కలుగా ఎందుకు?

## ఐపీఎల్ షెడ్యూల్‌పై అసెంబ్లీ ఎన్నికల ప్రభావం

- టీ20 వరల్డ్ కప్, స్టేడియంల ఏర్పాట్లపై సన్నాహాలు
- ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు
- షెడ్యూల్ రిలీజ్ సమయం.. ప్రారంభ తేదీ

**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 (ఐపీఎల్19) సందడి మొదలైంది. అయితే, గతంలోలా కాకుండా ఈసారి బీసీసీఐ పూర్తి షెడ్యూల్‌ను ఒకేసారి ప్రకటించకుండా, రెండు విడతలుగా విడుదల చేస్తోంది. మార్చి 6 లేదా 7న మొదటి విడత షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ వినూత్న నిర్ణయం వెనుక ఉన్న బలమైన కారణాలను పరిశీలిస్తే...




### 1. అసెంబ్లీ ఎన్నికల ప్రభావం

ఈ ఏడాది ఐపీఎల్ జరిగే సమయంలోనే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ , పుదుచ్చేరి వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. ఎన్నికల నిర్వహణలో పోలీసులు , భద్రతా బలగాలు నిమగ్నమై ఉండటం వల్ల, అదే సమయంలో స్టేడియంల వద్ద భారీ భద్రతను కల్పించడం సవాలుగా మారుతుంది. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలను ప్రకటించిన తర్వాతే, ఆయా నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణపై క్లారిటీ వస్తుందని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

### 2.ట20 వరల్డ్ కప్ , స్టేడియంల సర్దుబాటు

ఐపీఎల్ ప్రారంభానికి కొద్దిరోజుల ముందే (మార్చి 8) ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ముగుస్తుంది. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా , చెన్నై వంటి ప్రధాన స్టేడియంలు ప్రస్తుతం వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ స్టేడియంలను అంతర్జాతీయ టోర్నమెంట్ మోడ్ నుండి ఐపీఎల్ బ్రాండింగ్‌కు మార్చడానికి, పిచ్‌లను తిరిగి సిద్ధం చేయడానికి గ్రౌండ్ స్టాఫ్‌కు కొంత సమయం అవసరం. రెండు విడతల షెడ్యూల్ వల్ల ఆయా స్టేడియంలకు తగినంత సమయం దొరుకుతుంది.

### 3. ఇతర ఫ్రాంచైజీల హోమ్ గ్రౌండ్ సమస్యలు


రాజస్థాన్ రాయల్స్ తమ హోమ్ గ్రౌండ్ అయిన జైపూ-ర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంకు సంబంధించి కొన్ని సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటోంది. దీంతో వారు కొన్ని మ్యాచ్‌లను గౌహతి లేదా పూణేలో నిర్వహించే ఆలోచనలో ఉన్నారు. అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా తమ హోమ్ మ్యాచులలో కొన్నింటిని రాయ్‌పూర్‌లో నిర్వహించాలని భావిస్తోంది. ఇలాంటి వేదికల మార్పులపై స్పష్టత రావడానికి కూడా కొంత సమయం పడుతుంది. మొదటి విడతలో సుమారు 15-20 రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల కానుంది. ఎన్నికల తేదీల ప్రకటన తర్వాత మే 31న జరిగే ఫైనల్ వరకు పూర్తి షెడ్యూల్ అందుబాటులోకి వస్తుంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



## మెగాస్టార్ మూవీలో రాశీ?


మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం దర్శకుడు బాబీ (కె.ఎస్. రవీంద్ర)తో మరో సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపికపై ప్రస్తుతం ఫిల్మ్ నగర్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో రెండో కథానాయికగా రాశీ ఖన్నా కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. గ్లామర్‌తో పాటు నటనతో గుర్తింపు పొందిన రాశీ ఖన్నా ఈ ప్రాజెక్ట్‌లో భాగమైతే సినిమాకు మరింత ఆకర్షణ పెరుగుతుందని భావిస్తున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో కూడా నటిస్తున్నట్లు సమాచారం. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది.

## మోనోకినిలో ఖుషీ కపూర్ గ్లామర్



యువ నటి ఖుషీ కపూర్ తాజాగా చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో ఆకర్షణగా మారింది. ఈ ఫోటోల్లో ఆమె మోనోకిని స్టైల్ డ్రెస్‌లో స్టైలిష్‌గా కనిపించింది. పైభాగంలో కార్సెట్ తరహా ఫిట్‌తో సున్నితమైన లేస్ డిజైన్ ఉండగా, కింద భాగంలో పూల ఆకృతులతో ఉన్న డిజైన్ డ్రెస్‌కు ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చింది. ఈ అవుట్‌ఫిట్ ఆమె లుక్‌ను గ్లామర్‌గా చూపిస్తూ కూడా క్లాసీ టచ్‌ను ఇచ్చింది.ఫోటోషూట్‌లో ఖుషీ కాస్త వాలి కూర్చుని కెమెరాకు సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఆకట్టుకునే పోజులు ఇచ్చింది. ఆమె స్టైల్ చాలా సహజంగా కనిపించింది.

బ్యాక్‌గ్రౌండ్ కూడా ఫోటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పింక్ రంగు గోడపై ఉన్న పాతకాలపు డిజైన్ ప్యానెల్స్, వెనుక కనిపించే పెయింటింగ్ కలిసి ఫోటోలకు పాతకాలపు అందాన్ని తీసుకొచ్చాయి. అలాగే వింటేజ్ వేవ్స్ తరహా హెయిర్ స్టైల్ ఆమె ముఖాన్ని మరింత అందంగా హైలైట్ చేసింది.మొత్తానికి ఈ ఫోటోషూట్‌తో ఖుషీ కపూర్ గ్లామర్‌తో పాటు తన స్టైల్‌ను మరోసారి చూపించింది.




## ఎట్టకేలకు ఓటిటిలోకి భర్త మహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

## ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

### 19నే వస్తున్న భగత్ సింగ్



'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.



## ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

**నేటిసాక్షి : మార్చి 05 జగదేవపూర్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఇందిర నిర్మాణ పనులను పరిశీలించారు. నూతనంగా మంజూరైనా సరదాగాని సంపతి, పోచయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతలు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనుల్లో అలసత్వం వహించరాదని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇల్లు పూర్తయిన వాటిని త్వరలోనే గృహప్రవేశం కార్యక్రమం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినిద్దీన్, ఉ



ప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నరేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిక్షపతి, నాయకులు రాజు, మహేష్, వెంకట్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిపుణ వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరం

### వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్

**నేటి సాక్షి, ఎండపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మార్చి 6, శుక్రవారం ఉదయం 9:30 గంటల నుంచి శిబిరం ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శిబిరంలో భాగంగా జనరల్ మెడిసిన్,



గైనకాలజీ, పిల్లల వైద్యం, దంత వైద్యం, ఆర్థోపెడిక్, కంటి వైద్య ప్రముఖ నిపుణులచే రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు, ఔషధాలు, ఆరోగ్య సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు, మహిళా ఆరోగ్య సమస్యలు, చిన్నారుల ఆరోగ్య సమస్యలు, ఎముకల నొప్పులు, కంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా మండల ప్రజలు జిల్లా స్థాయి వైద్య నిపుణుల సేవలను అందుబాటులో పొందే అవకాశం కలుగుతుందని, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆయన సూచించారు. కావున శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకుని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లవ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## పకడ్బందీగా 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' చేపట్టాలి

### సన్నాహక సమావేశంలో ఎంపీడీవో కృపాకర్

**నేటి సాక్షి, ఎండపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీవో కృపాకర్ సూచించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి గురువారం ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృపాకర్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో 99 రోజుల పాటు నిర్దిష్ట కార్యాచరణతో కార్యక్రమాలను అమలు చేసి స్పష్టమైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ 99 రోజుల ప్రణాళికను 10 ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల సక్రమ నిర్వహణ, ఆరోగ్యం, 'సురక్షితంగా చేరుకోండి' (అరైవ్-అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత--డ్రగ్స్‌కు నో, రైతుల అభివృద్ధి (వ్యవసాయం), విద్య, యువత మరియు క్రీడలు, మహిళలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రత్యేక



ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, విద్యా అవగాహన సదస్సులు, రైతులకు సలహా కార్యక్రమాలు, యువతకు క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి పారదర్శక పాలన అందించాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేసి అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో కృపాకర్ పిలుపునిచ్చారు.

## బంగారం రిలీజ్ చేస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఐఐఎఫ్ఎల్ సంస్థలో ఉన్న బంగారాన్ని విడుదల చేయిస్తానని చెప్పి, ఫిర్యాదుదారున్ని మోసం చేసిన ఘటనపై పట్టణ ఒకటవ విభాగం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు డిఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు కేసు కేసు వివరాలు వెల్లడించారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ హౌసింగ్ లోన్స్ విభాగంలో మేనేజర్‌గా పనిచేస్తున్న లొడంగి యాదగిరి, ఐఐఎఫ్ఎల్ సంస్థలో ఉన్న బంగారాన్ని విడుదల చేయిస్తానని నమ్మబలికి ఫిర్యాదు దారుని మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి





వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలండర్ ఆవిష్కరించిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే

- **గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలండర్ ఆవిష్కరించిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్**

**నేటి సాక్షి-మేడిపల్లి :** మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో కూడిన క్యాలండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగిత్యాల జిల్లా పరంగా విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపి, ఉ



ప అధ్యక్షులు ఏండి రహీం, ఏండి హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

### గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి-కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన



**నేటి సాక్షి సిరిసిల :** వెల్ది.శివకుమార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పందరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌ సింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు సంపతి ఉదయ్ కుమార్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం లోని మాదాపూర్ గ్రామ లో యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు సంపతి ఉదయ్ కుమార్ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సమీపంలో చెరువు కట్ట మీద అనువైన స్థలం మరియు ఉదయం సాయంత్రం వ్యాయామంతో యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సంపతి ఉదయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## పెద్ద మాసన్ పల్లి లో వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం



**నేటి సాక్షి తొగుట వడ్డే నరసింహులు :** మండల పరిధిలోని పెద్ద మాసన్ పల్లి గ్రామంలో నూతనంగా వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంబిచిన సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి. గ్రామ ప్రజలకు సమీపంలోనే ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామపంచాయతీ లోనే ఒక గదిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు , గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వ అందిస్తున్న టీకాలను, బీపీ.షుగర్ పరీక్షల కోసం గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గ్రామంలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచడానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని శ్రీనివాస్. ఏఎన్ఎం కృష్ణవేణి. ఆశాలు నసియా బేగం, సాజిదా బేగం, అంగన్వాడి టీచర్లు , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు :** మండల పరిషత్ ప్రాథమికోన్నంత పాఠశాల చందాపూర్ లో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థుల ఉపాధ్యాయ విధులను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే అని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు బాగా చదివి లక్ష్యం వైపు పయనించాలన్నారు. రోజంతా ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించి సంతోషపడ్డారు. ఒకరోజు ప్రధానోపాధ్యాయులుగా చంది అక్షిత, ఎంఈఓ గా చంది రిశ్వంత్ రెడ్డి. డీఈవోగా ఆత్మకూరి భానువిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నగేష్, రాజలింగం, అరుణశ్రీ, గంగా, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ 'గణపతి'!

**'ముప్పాళ్ల లక్ష్మణరావు' మావోయిస్టు 'ఉద్యమ శిఖరం'**

**47 ఏళ్ల అజ్ఞాత జీవితకథకు క్లైమాక్స్'**

**మార్చి 31 డెడ్‌లైన్ ముందు పోలీసుల 'ఆఖరి ఆపరేషన్' షురూ..**

**'గణపతి' త్యాగాలకు.. పోరాటాలకు 'గౌరవం' ఇచ్చే యోచనలో ప్రభుత్వం**

**ఇకనైనా ఇంటికి వచ్చేయ్ 'దొరా' అని 'బీర్ పూర్' వాసుల 'భావోద్వేగ విజ్ఞప్తులు'**

"ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమం ఇప్పుడు.. వెంటిలేటర్ పై చివరి శ్వాస పీల్చుకుంటోంది.! 'ఆపరేషన్ కగార్' పేరిట మొదలెట్టిన ఏరివేత ఆఖరుదశకు చేరుకుంది. దేశవ్యాప్తంగా వేళ్లూనుకున్న 'మావోయిస్టు ఉద్యమ' స్థంభాలన్నింటినీ వరుసగా కూల్చేస్తూ ..శత్రువు విజయం సాధించాడు.! ఇప్పుడు వారి దృష్టి చివరాఖరి 'ఉద్యమ శిఖరం'పై పడింది.ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లోని ఐసీసీసీ భవనంలో చోటుచేసుకున్న దృశ్యం మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మలుపుతిప్పే ఘట్టంగా నిలిచింది. తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి సమక్షంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ (62), సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీ బడే చొక్కారావు, స్టేట్ కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి- ఈ నలుగురు ఆయుధాలు వదిలి మెయిన్‌స్ట్రీమ్‌లోకి వచ్చారు. దేవ్‌జీతో పాటు మరో 16 మంది కేడర్లు లొంగిపోయారు. ఇది కేవలం నాలుగు పేర్ల జాబితా కాదు.నాలుగున్నర దశాబ్దాల సాయుధ ఉ ద్యమం చరమాంకానికి చేరుకుందన్న సంకేతం.అయితే ఆ సమావేశంలో ఒక పేరు మాత్రం గైర్హాజరైంది.అతనే 'మావోయిస్ట్ సుప్రీం' ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి.! 76 ఏళ్ల ఈ వృద్ధ నాయకుడు, 2004 నుంచి 2018 వరకు సీపీఐ (మావోయిస్ట్) మొదటి ప్రధాన కార్యదర్శి, ఉద్యమానికి జీవనాడిగా నిలిచిన వ్యక్తి.'గణపతి అడవుల్లో లేడు. ఏదో ఒక పట్టణ ప్రాంతంలో ఆశ్రయం పొందాడు. అతన్ని బయటకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. త్వరలో వస్తాడని ఆశిస్తున్నాం' అని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటన కేవలం పోలీసు వ్యాఖ్య మాత్రమే కాదు..ఒక 'ఉ ద్యమ యుగం' ముగిసే సూచనగా భావిస్తున్నారు.దీన్ని 'ఆపరేషన్ గణపతి'గా అభివర్ణిస్తున్నారు.! ఆయనతో పాటు.. మిగిలిన మరో 11మంది లొంగిపోతే మార్చి-31 లోపు 'మావోయిస్టు ఉద్యమాన్ని' సమూలంగా తుడిచిపెట్టేసినట్టేనని ప్రభుత్వం పేర్కొంటోంది.!!

**- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**

## బీర్‌పూర్ నుంచి బస్తర్ వరకూ.. ఉపాధ్యాయుడి అసాధారణ ప్రయాణం

1949 జూన్ 16న జగిత్యాల జిల్లా సరంగాపూర్ మండలం బీర్‌పూర్ గ్రామంలో రైతు (కొంతమంది చెప్పినట్లు భూస్వామ్య) కుటుంబంలో జన్మించిన గణపతి, బీఎస్సీ, బీఈడీ పూర్తి చేసి కరీంనగర్‌లో పాఠశాల ఉపాధ్యాయుడిగా మూడేళ్లు పనిచేశారు. పుట్టింది వెలమ సామాజిక వర్గంలో (దొర కులం) నియంతల శాసించే అవకాశం ఉన్నా, బాంచన్ దొర అని పిలిపించుకునే స్థాయిలో ఉన్నా, దొరగా పుట్టి దర్జాగా జీవితాన్ని అనుభవించే ఆస్తులు, ఉద్యోగం, బలమైన బంధు వర్గం ఉన్నా.. అతడు అన్ని కులాలలోని అణగారిన వర్గాల పట్ల ఆవేదన చెందాడు. బానిస బతుకుల్ని చూసి కలత చెందాడు. గత కొన్ని దశాబ్దాల క్రితమే బందూకు చేతబట్టి తిరుగుబాటుదారుడయ్యాడు, బహుజనుల పాలిట ఆరాధ్యుడయ్యాడు. ఉన్నత విద్య కోసం వరంగల్ వెళ్లిన సమయంలో 1974-75లో నల్ల అదిరెడ్డి, కొండపల్లి సీతారామయ్యలతో పరిచయం ఏర్పడింది. అక్కడి నుంచి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ఆలోచనలు ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. 1970ల ప్రారంభంలో నక్సలైట్ ఉద్యమంలో చేరిన ఆయన, 1975-77 ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయ్యారు. 1979లో జగిత్యాల జైత్రయాత్ర కేసులో వారంట్ జారీ కావడంతో అప్పటి నుంచి 47 ఏళ్లుగా పోలీసులకు చిక్కకుండా 'అజ్ఞాత జీవితం' గడిపారు.ప్రభుత్వ ఉ పాధ్యాయుడిగా మొదటి పోస్టింగ్ ఎలిగేడు మండల కేంద్రంలో, తర్వాత ఎలగందుల, మేడిపల్లి మండలం గోవిందారంలో విధులు నిర్వహిస్తూ 1972-73లో బీఈడీ ట్రైనింగ్ కోసం వరంగల్‌కు వెళ్లి అజ్ఞాత బాట పట్టాడు.

## హింసాత్మక ప్రయాణం.!

పీపుల్స్ వార్ నక్సల్స్ పార్టీ వ్యవస్థాపకుడు కొండపల్లి సీతారామయ్య ఆధ్వర్యంలో 1975-76లో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తపాలపూర్‌లో భూస్వామి పితంబర్ రావు, ఆయన కుటుంబ సభ్యులను హతమార్చిన సంఘటనలో కలమడుగు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ఏ1గా కొండపల్లి సీతారామయ్య, ఏ8గా గణపతి పేరు నమోదయింది. ఈ కేసులో మొత్తం 16 మందిపై కేసులు నమోదయ్యాయి.పీపుల్స్ వార్ గ్రూప్ స్థాపక సభ్యుల్లో ఒకరైన ఆయన, 1991-92లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1992లో పీపుల్స్ వార్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గణపతి, 2004లో బీహార్ మావోయిస్టు పార్టీతో కలిసి దేశంలో అనేక రాష్ట్రాలలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను విస్తరింపచేశారు. 2004లో పీపుల్స్ వార్, మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంట్రల్ విలీనం తర్వాత ఏర్పడిన సీపీఐ (మావోయిస్ట్)కు మొదటి ప్రధాన కార్యదర్శిగా 14 ఏళ్లు నాయకత్వం వహించారు.ఆంధ్ర-ఒడిశా సరిహద్దు, నల్లమల, దండకారణ్య, బస్తర్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలో ప్రజాయుద్ధ వ్యూహాన్ని విస్తరించారు. ఆదివాసీల సంఘటన, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు, భూమి పంపిణీ కార్యక్రమాలు ఆయన నాయకత్వంలో సాగాయి. ఆయన ఫీల్డ్ కమాండర్ కంటే స్ట్రాటజిస్ట్‌గా ప్రసిద్ధి. సంస్థాగత నిర్మాణం, అండర్ గ్రౌండ్ నెట్‌వర్క్‌లు, వ్యూహాత్మక మార్గదర్శకత్వం..ఇవే ఆయన ప్రధాన బలాలు. శ్రీనివాస్, రాజన్న, రాజిరెడ్డి, రాధాకృష్ణ, జీపీ, చంద్రశేఖర్, అజిత్, సీఎస్ వంటి అనేక మారుపేర్లతో ఆయన పనిచేశారు. కానీ 'గణపతి' అనే పేరు ఉద్యమ చరిత్రలో స్థిరపడింది.

## 2018 తర్వాత.. అజ్ఞాతంలోకి..

అనారోగ్య కారణాలతో 2018 నవంబర్‌లో ప్రధాన కార్యదర్శి బాధ్యతలు వదిలిన తర్వాత నంబల కేశవరావు అలియాస్ బసవరాజు బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత గణపతి ఎక్కడున్నారన్నది మిస్టరీగా మారింది. నేపాల్, ఫిలిప్పీన్స్, అబూజ్‌మాడ్ అంటూ పలు రూమర్లు వినిపించాయి. 2024 జూలై-ఆగస్టులో అబూజ్‌మాడ్‌లో జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశానికి హాజరయ్యారన్న ఇంటలిజెన్స్ సమాచారం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిందని వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ లేదా ఏదో ఒక పట్టణ ప్రాంతంలో ఉన్నారన్న అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

### 43 ఏళ్ల కుటుంబ వియోగం - భావోద్వేగ విజ్ఞప్తి

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ గ్రామంలో గణపతి కుటుంబ సభ్యులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. ఆయన చిన్ననాటి సోదరుడు రామచంద్రరావు మీడియా ముందుకు వచ్చి కన్నీళ్లు పెట్టుకున్నారు. '43 ఏళ్లుగా మేము చూడలేదు. ఇక అడవులు వదిలి ఇంటికి రా.. నీ ఆరోగ్యం బాగాలేదు. పోలీసులు హాని చేయరు' అని విజ్ఞప్తి చేశారు. 'సామాజిక పరిస్థితులు మారాయి. ఉద్యమం ఇక విస్తరించదు. కేసులు ఉపసంహరించాలి' అని కేంద్రానికి అప్పీల్ చేశారు. కుటుంబం మాత్రమే కాదు, గ్రామస్తులంతా ఆయన రాక కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. 'గణపతి.. చివరి రహస్యం ఎక్కడ.? అడవులను వీడి బీర్‌పూర్ గ్రామ గడపలోకి రా దొర..'అంటూ గుట్ట కింద గ్రామస్తులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.



దండకారణ్యంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ నేపథ్యంలో నేలకొరుగుతున్న మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, హిడ్మా, తదితర అగ్ర నేతలు, ఆయుధాలతో సహా లొంగిపోతున్న కేంద్ర కమిటీ సభ్యులు, దళ నాయకులు, దళాలు

..ఇంకా గణపతికి ఇద్దరు సోదరులు, ఇద్దరు తోబుట్టువులు, తల్లి తండ్రి, ఓ సోదరుడు సోదరి గతంలోనే మృతి చెందారు. భార్య విజయ, కుమారుడు శ్రీనివాస్ హైదరాబాద్, అమెరికాలో జీవనం కొనసాగిస్తున్నారు. గణపతి స్వగ్రామం బీర్‌పూర్‌లో ఆయన రక్తసంబంధికులు ఎవరూ లేరు. కూలిన ఇంట్లో పెరిగిన తుమ్మలు, చెట్ల చెదారం మాత్రమే మిగిలాయి. బీర్‌పూర్ గుట్ట కింద గ్రామాలలో దాదాపు 60 సంవత్సరాల పైబడిన వారికి ఆయన రూపురేఖలు గుర్తిస్తారు.

## 'గణపతి' లొంగుబాటు అయితే.?

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం గణపతి లొంగుబాటు చారిత్రక ఘట్టం అవుతుంది. ఆయన ఉద్యమానికి చిహ్నం.! ఆయన లేకుండా పార్టీ లీడర్‌లెస్, రడర్‌లెస్‌గా మారిందని డీజీపీ వ్యాఖ్యానించారు. ఆయన ముందుకు వస్తే మిగతా కేడర్లు కూడా లొంగిపోతారన్న అంచనా ఉంది. అయితే ఆయన సైద్ధాంతికంగా ఇంకా కట్టుబడి ఉండవచ్చన్న అభిప్రాయం కూడా ఉంది. వయసు, ఆరోగ్యం, కుటుంబ భావోద్వేగం..ఇవన్నీ ఆయన నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశాలుగా కనిపిస్తున్నాయి.ఇప్పుడు రాష్ట్రం ఎదురు చూస్తున్న ప్రశ్న ఒక్కటే - గణపతి బయటకు వస్తారా.? 'మార్చి 31 డెడ్‌లైన్' కు ముందే చరిత్రలో చివరి అధ్యాయం రాయబడుతుందా.? లేక మరికొన్ని రోజులు ఈ రహస్యం కొనసాగుతుందా.? బీర్‌పూర్ గ్రామం నుంచి దండకారణ్య అడవుల వరకు సాగిన ఒక ఉపాధ్యాయుడి ప్రయాణం, ఇప్పుడు తిరిగి పట్టణ జీవితానికి చేరువవుతున్న సంకేతాలు ఇస్తోంది. ఒక యుగానికి ముగింపు సమీపిస్తున్నదా అన్న ఆసక్తి రాష్ట్ర రాజకీయ, భద్రతా వర్గాల్లో నెలకొంది..!!



## పోలీసు వ్యూహం - రీహాబ్ పాలసీ, ఇంటలిజెన్స్ ఒత్తిడి

తెలంగాణ ప్రభుత్వం రీహాబిలిటేషన్ పాలసీ కింద లొంగుబాటు చేసిన మావోయిస్టులకు ప్యాకేజీలు అందిస్తోంది. 2024 నుంచి ఇప్పటి వరకు 591 మంది లొంగిపోయారు. సెప్టెంబర్-అక్టోబర్ 2025లో మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను 60 మందితో లొంగిపోయారు. ప్రస్తుతం తెలంగాణకు చెందిన కేవలం 11 మంది మాత్రమే అండర్‌గ్రౌండ్‌లో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. వారిలో గణపతి, పసునూరి నరహరి అలియాస్ సంతోష్ కీలకులు.డీజీపీ శివధర్ రెడ్డి స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరోతో కలిసి నిఘా పెంచారు. 'మార్చి 31, 2026 నాటికి దేశం మావోయిస్టు-ముక్తం కావాలి. తెలంగాణలో ఉద్యమం పుట్టింది, తెలంగాణలోనే ముగుస్తుంది'అని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో వేలాది మంది చనిపోవడం, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత విభేదాలు, ఆర్థిక ఇబ్బందులు -- ఇవన్నీ ఉద్యమాన్ని బలహీనపరిచాయని విశ్లేషకులు చెబుతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మోస్ట్ వాంటెడ్ పర్సన్, ముప్పాల లక్ష్మణరావు ఏ మావోయిస్టు సుప్రీమ్ బాస్ గణపతి, ఆయన తలకు దాదాపు రూ.3 కోట్ల పైనే రివార్డు. అతడి కోసం కాకులు దూరని కారడవులు, దండకారణ్యాలు, జనారణ్యాలను, ఆధునిక పరికరాల నిఘా నేత్రాలు, అతడి కోసం అనుక్షణం అంతరిక్షం నుంచి గాలించినా, కేంద్ర నిఘా సంస్థలు పసిగట్టలేని రహస్య జీవనాన్ని చేదించడానికి కోట్లాది రూపాయల రివార్డులను ప్రకటించినా.. గణపతి ఎప్పుడూ ఒక పెను సవాలే.!అడవులు, గెరిల్లా శిక్షణలు, విప్లవ సాహిత్యం, మందు పాతరలు, ఎదురు కాల్పులు.. ఇవన్నీ గణపతి శరీరంలో ప్రవహించే ఎర్ర రక్త కణాలు. అతని పాదముద్రలు కనిపించే ఆయా ప్రాంతాలు, రక్త గాయాలు, సంగ్రామాలు, భూమికోసం, భుక్తి కోసం అడవి బాట పట్టిన 'లక్ష్మణుడు' ఆయన ఒక 'జనం మహల్', ఒక 'జంగల్ మహల్'గా అభివర్ణిస్తారు.!









# నిజామాబాద్ ఎంపీ పతనం మొదలైనట్టేనా!?

## జగిత్యాల బీజేపీలో హైడ్రామా..!

**భోగ శ్రావణి ఇంటి వద్ద ఉద్రిక్తత..**

- ఎంపీ అరవింద్ ప్రెస్‌మీట్‌కు ముందే కార్యకర్తల ఆందోళన
- కుర్చీలు, టెంట్లు ధ్వంసానికి యత్నం..
- సీనియర్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- టికెట్ల 'పంచాయితీ'తో ముదిరిన విభేదాలు..
- జగిత్యాల జిల్లాలో బీజేపీ అంతర్గత కలహాలు బహిర్గతం

**నేటి సాక్షి జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో బీజేపీ అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రెస్ మీట్ నిర్వహించాల్సిన నేపథ్యంలో సీనియర్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. ఆగ్రహంతో కార్యకర్తలు ఇంటి ముందు ఏర్పాటు చేసిన కుర్చీలు, టెంట్లను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం ఉద్రిక్తతను మరింత పెంచింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. చివరికి ఆందోళన చేస్తున్న పలువురు బీజేపీ సీనియర్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన జిల్లాలో పెద్ద చర్చనీయాంశమైంది.



### ఎంపీ రాకముందే ఉద్రిక్తత

జగిత్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నివాసంలో ఈరోజు సాయంత్రం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రెస్ మీట్ నిర్వహించాల్సి ఉ ంది. అయితే కార్యక్రమానికి ముందే పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనకు దిగారు. తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

### టికెట్ల పంచాయితీపై ఆగ్రహం.!

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల టికెట్ల కేటాయింపే ఈ వివాదానికి ప్రధాన కారణమని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్లను పక్కనపెట్టి కేవలం కొంతమంది అనుచరులకు మాత్రమే టికెట్లు ఇప్పించారని వారు భోగ శ్రావణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏకపక్ష నిర్ణయాల వల్లే పార్టీ ఎన్నికల్లో పరాభవం పాలైందని కూడా ఆరోపించారు. పార్టీ నిర్మాణంలో కష్టపడ్డ నాయకులను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.







### చంపేస్తామని బెదిరించారని ఆవేదన

**( బీజేపీ రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి )**

నా ఇంటిపై బిజెపి నుంచి సస్పెండ్ అయిన వారు దాడికి పాల్పడ్డారు. నన్ను, నా కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించారని శ్రావణి కన్నీటి పర్యంతమయ్యారు. వారితోపాటు మరికొందరు సీనియర్ కార్యకర్తలమని చెప్పుకుంటూ తన ఇంటికి వచ్చి బీభత్సం సృష్టించారని ఆమె ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కుర్చీలు, గ్రీన్ మ్యాట్లను దుండగులు ధ్వంసం చేశారని ఆమె తెలిపారు.ఒక మహిళ అని కూడా చూడకుండా తన ఇంటిపైకి వచ్చి బూతులు తిడుతూ, తనను, తన భర్తను చంపేస్తామని బెదిరించారని జగిత్యాలలో మిమ్మల్ని బతకనివ్వమని హెచ్చరించారనీ.. పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేస్తున్న దాడులు జరగడం అత్యంత దురదృష్టకరం. ప్రజాస్వామ్యం ఎటు పోతోంది అన్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారని. సీఐ, ఎస్ఐలు సకాలంలో స్పందించి దాడికి పాల్పడిన వారిని అక్కడి నుండి పంపించి వేశారని శ్రావణి పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయని, వెంటనే కలెక్టర్ మరియు ఎస్పీ స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

### కుర్చీలు, టెంట్లు ధ్వంసానికి యత్నం

ఆగ్రహంతో ఊగిపోయిన కార్యకర్తలు ఆమె ఇంటి ముందు ఏర్పాటు చేసిన కుర్చీలు, టెంట్లను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను తొలగించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. అక్కడ ఉన్న కొంతమంది నాయకులు పరిస్థితిని చల్లబరిచేందుకు ప్రయత్నించినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గలేదు.

### పోలీసుల జోక్యం.. నాయకుల అదుపులోకి

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. నిరసన చేస్తున్న కార్యకర్తలను వారించినప్పటికీ ఉద్రిక్తత తగ్గకపోవడంతో పలువురు బీజేపీ సీనియర్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని వాహనాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం భోగ శ్రావణి నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### జగిత్యాల జిల్లాలో పెరుగుతున్న అంతర్గత కలహాలు

ఇటీవల మున్సిపల్ ఎన్నికల సమయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, టికెట్ల పంచాయితీతో బీజేపీలో విభేదాలు ముదిరాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాయికల్..మెట్ పల్లి మున్సిపాలిటీలు అర్హత సాధించినప్పటికీ మున్సిపల్ కార్యాలయంపై బీజేపీ జెండా ఎగురవేయకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారని గెలుపొందిన కౌన్సిలర్ లు విమర్శించారు. ఎంపీకి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయించడంతో అసంతృప్తి మరింత పెరిగిందని అంటున్నారు.

### 'ఎంపీ' పతనం మొదలైనట్టేనా.? అని చర్చ.!

ఇప్పటికే జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు'పై గెలుపొందిన కౌన్సిలర్ లు దాడి చేయడం.. క్రాస్ ఓట్ వేసిన బీజేపీ నేత సుఖేందర్ గౌడ్ సస్పెండ్ ఐనంక ఎంపీపై చేసిన ఆరోపణలు,ఎంపీ కోసం జైలుపాలై..అప్పులపాలైన ఖట్టర్ పార్టీ కార్యకర్త వీడియో వైరల్ వంటి పరిణామాలు వరుసగా చోటుచేసుకున్నాయి. తాజాగా భోగ శ్రావణి ఇంటిపై దాడికి యత్నం జరగడం జిల్లాలో బీజేపీ పరిస్థితిపై కొత్త చర్చలకు దారితీసింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే ఎంపీపై వ్యతిరేక స్వరాలు వినిపించడం గమనార్హంగా మారింది. ఈ పరిణామాలు పార్టీ భవిష్యత్తుపై ఏ విధమైన ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ దాడి నామీద ఎక్కడ జరుగుతుందోనని.. అసంతృప్త నేతల నుంచి ముప్పు తప్పదని.. పోలీసుల రక్షణలో.. ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారని..ఇక మనం సేఫ్ అని తెలిసాకనే.. పొద్దున ఘర్షణ జరిగితే సాయంత్రం 'ప్రెస్ మీట్' పెట్టిన వైనం ఎంపీ ఎస్కేపింగ్ ధోరణి స్పష్టంగా చెబుతోందని ముచ్చటించుకుంటున్నారు. ఇందూరు ప్రక్షాళన పూర్తయ్యింది..ఇక జగిత్యాల జిల్లా క్లినింగ్ మొదలైందని ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలు.. రివర్సై.. జగిత్యాల నుంచి ఎంపీనే తరిమికొట్టే పరిస్థితులు మొదలైనట్టేనని సొంత పార్టీ నేతలు.. కార్యకర్తలు బాహాటంగానే విమర్శిస్తుండడం ప్రస్తావనార్హం!





# తాగుబోతు ల..జ కొడుకంట?

## చిన్నాపూర్‌లో ఎస్సీ యువకుడిపై సర్పంచ్ కుటుంబం దాడి







'కులం-బలుపు'తో దాడి చేసి..కొట్టి.. అపస్మారక స్థితిలోకి వెళ్లాక..కొట్టినోళ్లే పోలీసులకు ఫోన్.!


కులం పేరుతో దూషించి దాడి చేశారని తల్లి ఫిర్యాదు

సర్పంచ్ కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద బుగ్గారం పోలీసుల చర్య

లి వైరలైన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు



**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో ఓ వ్యక్తిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తొలుత ద్విచక్రవాహనంపై వచ్చిన ఒక్కడే దాడికి దిగి.. విచక్షణా రహితంగా కొట్టడంతో బాధితుడు కిందపడిపోయాడు. కొద్ది సెకన్లలోనే మరి కొందరు బైక్‌లపై చేరుకుని వారూ భౌతిక దాడికి పాల్పడ్డారు. కాళ్లతో తొక్కుతూ.. చేతులతో కొడుతూ.. పచ్చి బూతులు తిడుతూ దాడి చేసిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. గాయపడిన బాధితుడిని చికిత్స కోసం జగిత్యాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో చర్చనీయాంశంగా మారింది.!



### కులం పేరుతో దాడి..తీవ్ర ఉద్రిక్తత

బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో ఎస్సీ మాల కులానికి చెందిన యువకుడిపై జరిగిన దాడి ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి చెందిన దమ్మ తిరుపతి అనే వ్యక్తిని గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్లు ఆరోపణలు రావడంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. బాధితుడిని చికిత్స కోసం జగిత్యాల సివిల్ ఆసుపత్రికి తరలించగా, ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### బస్ స్టాండ్ వద్ద ఘర్షణ.!

పోలీసుల వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో చిన్నాపూర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద ఈ ఘటన ప్రారంభమైనట్లు తెలుస్తోంది. దమ్మ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గట్టు గంగారం అనే వ్యక్తి ఆమె కుమారుడు దమ్మ తిరుపతిని కులం పేరుతో దూషిస్తూ అవమానించినట్లు పేర్కొన్నారు. ఈ వివాదం అక్కడే ఘర్షణకు దారితీసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

### అదే యువకుడిపై రెండోసారి దాడి.!

బస్ స్టాండ్ వద్ద జరిగిన వాగ్వాదం అనంతరం గట్టు గంగారం తన తమ్ముడు గట్టు గంగాధర్, కుమారుడు గట్టు గణేష్‌తో కలిసి తిరుపతిని గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లోని ఒక షెడ్ వద్ద మళ్లీ దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి అనంతరం నిందితులు బాధితుడిని బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు కూడా తెలిపారు.

### గాయపడ్డ తిరుపతిని ఆసుపత్రికి తరలింపు

దాడిలో గాయపడి.. అపస్మారక స్థితిలోకి వెళ్లిన దమ్మ తిరుపతిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల సివిల్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా బయటకు రావడంతో.. సోషల్ మీడియాలో వైరలైంది. చావబాదిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

### అట్రాసిటీ చట్టం కింద కేసు.!

ఈ ఘటనపై బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ జి. సతీష్ తెలిపారు. గట్టు గంగారం, గట్టు గంగాధర్, గట్టు గణేష్‌లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఆయన వెల్లడించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

### చిన్నాపూర్ గ్రామంలో ఉద్రిక్తత

ఈ ఘటనతో చిన్నాపూర్ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన దమ్మ తిరుపతిని బైక్ పై వచ్చిన వ్యక్తే మొదట దాడి చేసి కొట్టినట్టు వీడియో ఫుటేజీలో స్పష్టంగా తెలుస్తోంది. చివరలో అదే వ్యక్తి పోలీసులకు ఫోన్ చేసి.. ఈ 'తాగుబోతు ల..జ కొడుకు' అని సంబోధిస్తూ మాట్లాడుతున్న 'కులం బలుపు' వీడియో ఫుటేజీలో స్పష్టంగా వినిపించడం గమనార్హం. ఈ 'ఏఐ' కాలంలోనూ ఇంకా 'కుల పిచ్చి-మత పిచ్చి' జడలు విప్పి జడిపిస్తుండడం విచారకరం.!!





# కోహినూర్ ఫీడ్స్ ఆధ్వర్యంలో గోధుమ క్షేత్ర ప్రదర్శన

**ఆదిలాబాద్, మార్చి 5 (సమయం న్యూస్):** జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో కోహినూర్ ఫీడ్స్ వారి ఆధ్వర్యంలో కేఎస్‌డబ్ల్యూ54 అనే కొత్త గోధుమ రకం క్షేత్ర ప్రదర్శనను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, రవీందర్ మాట్లాడుతూ కేఎస్‌డబ్ల్యూ-54 గోధుమ రకం అధిక దిగుబడిని ఇచ్చే రకమని తెలిపారు. సరైన సాగు పద్ధతులు పాటిస్తే ఎకరానికి సుమారు 13 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో కోహినూర్ ఫీడ్స్ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు పాల్గొని రైతులతో చర్చించారు. రైతులు పంట పెంపకం, ఎరువుల వినియోగం, రోగనిరోధకత వంటి అంశాలపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.